తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం  సూర్యాపేట  యాద్రాద్రి భువనగిరి
సోమవారం 10 నవంబర్ 2025
పేజీలు : 8
Follow :

# దేశానికి ఆదర్శంగా యువతను తీర్చిదిద్దడమే లక్ష్యం

- విద్య - వైద్యం - ఉపాధి ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ లక్ష్యం
- గోవులను రక్షించి పోషించడమే గట్టుప్పల్ లో గో సంరక్షణ శాల
- గంజాయితో భవిష్యత్ అంధాకారం ఇఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్



**చౌటుప్పల్ నవంబర్ 9 (జనంసాక్షి)** దేశానికి ఆదర్శంగా యువతను తీర్చిదిద్దడమే లక్ష్యమని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు.సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం జైహింద్ ఫంక్షన్ హాల్ లో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మునుగోడు నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ముందుగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అభిమానులతో ర్యాలీగా ముందుకు సాగారు. స్వామి వివేకానంద, స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్, భగీరథ మహర్షి, బాపూజీ, బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాచీన శివాలయం వద్ద అభిమానులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం నుంచి ఫంక్షన్ హాల్ వరకు పాదయాత్ర చేశారు. ఫంక్షన్ హాల్ లో ఇ ఎల్ వి భాస్కర్ కు యువత ఘన స్వాగతం పలికారు. అభిమానులకు అభివాదం చేస్తూ సభ వేదిక చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇ ఎల్ వి భాస్కర్ మాట్లాడుతూ, నిరుపేదలకు విద్య వైద్యం ఉపాధి అందించడమే లక్ష్యంగా ఇ ఎల్ వి ఫౌండేషన్ ఏర్పాటు చేశానన్నారు. ఈ ఫౌండేషన్ సేవలు మునుగోడు నియోజకవర్గానికి పరిమితం కావని, ఉమ్మడి నల్లగొండ ప్రాంతంలో ఎక్కడైనా నిరుపేదలకు సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. నేటి యువత గంజాయి తాగుతూ తమ బంగారు భవిష్యత్తు వ్యర్థం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి రూపుమాపేందుకు ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. గంజాయి సరఫరా చేసే వ్యక్తుల సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారికి రూ.10వేల నగదు ప్రోత్సాహకం ప్రకటించారు. గోవులను అక్రమంగా తరలిస్తున్నారని, గోవులను రక్షించడానికి ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నానన్నారు. గట్టుప్పల్ లోని తన 11ఎకరాల భూమిలో గో సంరక్షణ శాల ఏర్పాటుకు పూనుకున్నానని తెలిపారు. యువతకు అండగా ఉండి వాళ్లకు వృత్తి నైపుణ్యం, ఉపాధి కల్పనకు తన సాయి శక్తుల కృషి చేస్తానన్నారు. యువత తమకు నచ్చిన రంగంలో వ్యాపారం చేయడానికి సైతం బ్యాంకులను సంప్రదించి లోన్లు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నానన్నారు. ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన రైతులు ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేదని, వర్షాలకు ధాన్యం తడిసి ముద్దయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి సెంటర్లలో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దవ్వడంతో రైతులు కన్నీరు అయ్యారన్నారు. ఐకెపి సెంటర్లలో ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా షెడ్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కండరాల క్షీణిత బాధితులకు ఎప్పటికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి పూర్తి బాధ్యత తీసుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్, ఇ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు, యువత, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









# బీసీ రిజర్వేషన్లు సామాజిక తెలంగాణ నిర్మాణంలో కీలక అడుగు

ప్రొఫెసర్ కోదండరాం

వార్తా మెయిన్ పేజీలో

# కుక్క ఎదురు రావడంతో కూలీలతో వెళుతున్న ఆటోఫల్టి

## ఏడుగురు కూలీలకు గాయాలు ఇద్దరి పరిస్థితి విషమం



**ఆత్మకూర్ ఎస్ నవంబర్ 9 (జనంసాక్షి):** మండల పరిధిలోని తుమ్మలపెన్పాడు గ్రామం వద్ద కూలీలతో వస్తున్న ఆటోకుఆదివారం సాయంత్రం కుక్క ఎదురు రావడంతో అదుపుతప్పిన ఆటో పల్టీ కొట్టి ఏడుగురికి గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పెన్ పహాడ్ మండలం అగ్రహారం గ్రామానికి చెందిన 14 మంది మహిళ కూలీలు పత్తి ఏరేందుకు ఆత్మకూరు ఎస్ మండలం కోటపాడు గ్రామానికి వెళ్లి కూలి పని ముగించుకొని అదే ఆటోలో తిరిగి వెళుతుండగా ఎస్సీ కాలనీ సమీపంలో ఎదురుగా వస్తున్న కుక్కను తప్పించబోయి అదుపు తప్పి ఆటో ఫల్టి కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ తోపాటు మరో ఆరుగురు మహిళలకు గాయాలయ్యాయి.గాయాలైన వారిలో డ్రైవర్ ఎక్కినపల్లి పుల్లయ్య, కూలీలు సలిగంటి నాగమ్మ, ఆకుల సోమమ్మ , అబ్బగాని సత్యవతి, చిత్తలూరు జ్యోతి, శేషగాని రమణ, చిత్తలూరు లక్ష్మమ్మ ఉన్నారు. వీరిలో డ్రైవర్ పుల్లయ్య, సలిగంటి నాగమ్మ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. 108 సహకారంతో చికిత్స నిమిత్తం గాయాలైన వారిని సూర్యాపేట ఆసుపత్రికి తరలించారు.

# ఇసుక ట్రాక్టర్‌ను అడ్డుకున్న గ్రామస్తులు



**ఆత్మకూరు ఎస్..నవంబర్ 9 (జనంసాక్షి):** మండల పరిధిలోని మక్తా కొత్తగూడెం గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ఆదివారం స్థానికులు అడ్డుకొని పోలీసులకు అప్పగించారు. మోతె మండలం రాయిని కుంట తండాకు చెందిన ట్రాక్టర్ మక్త కొత్తగూడెం ఏటి నుండి ఇసుక నింపుకొని వెళ్తుండగా స్థానికులు అడ్డుకొని పోలీసులు సమాచారం ఇచ్చారు. అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లలో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం

- కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులకు చూసి ప్రజలు ఓటు వేస్తారు
- మాగంటి సునిత భారీ మెజార్టీతో గెలుపు ఖాయం
- బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



**కామేపల్లి,నవంబర్ 9 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునిత విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన ఇంటింటా ప్రచారం లో ఇల్లందు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ జూబ్లీహిల్స్

మిగతా 2లో



# మేవా వెల్ఫేర్ సొసైటీ ఆవిర్భావం..

బూర్గంపహాడ్ నవంబర్ 09 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో మేవా వెల్ఫేర్ సొసైటీ సేవా కార్యక్రమాల నిర్వహణకు స్థానిక ఐటీసీ కర్మాగారంలో పనిచేస్తున్న ముస్లిం సోదరులు యువత కలసి స్వచ్ఛంద సేవ సంస్థ ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ మేవా (రిజిస్ట్రేషన్ నంబర్ 187/2025) స్థాపించినట్టు మేవా వెల్ఫేర్ సొసైటీ ప్రచార కార్యదర్శి మొహమ్మద్ సోహెల్ పాషా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సంస్థ అధ్యక్షునిగా షేక్ ముస్తఫా, ప్రధాన కార్యదర్శిగా జహీర్ పాషా తో పాటు మొత్తం 25 మందినీ కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలియజేశారు. ఈ ఆర్గనైజేషన్ ద్వారా సామాజిక మానవతా, ధార్మిక రంగాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ సంస్థ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు, కోచింగ్ వంటి విద్యా సహాయాన్ని అందించడం, అలాగే ఆరోగ్య శిబిరాలు, రక్తదాన కార్యక్రమాలు వంటి వైద్య సహాయాన్ని అందించడం, అనాథలు, వితంతువులు ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేయడం, శిక్షణ, స్వయం




సహాయక బృందాలు అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళలను శక్తివంతం చేయడం, కులం, మతం లేదా వర్గానికి అతీతంగా సామాజిక సంక్షేమ కార్యకలాపాలను నిర్వహించడం వంటివి ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లలో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం

ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునిత భారీ మెజార్టీతో విజయం సాధించనున్నదని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ ఆశ భవయుక్తం చేశారు.ఆదివారం మహబూబాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ మాలోత్ కవిత సూచనల మేరకు సునిత విజయాన్ని కాంక్షిస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ, నందానగర్,ఎర్రగడ్డ,యూసుఫ్ గూడ,రహమత్ నగర్,శ్రీనగర్ కాలనీలో నిర్వహించిన ఇంటింటా ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొని సునీతను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందలేదని,ఎన్నికలకు ముందు చేసిన హామీలు నెరవేరలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య,పార్టీ ప్రధాన కార్యదర్శి కాంట్రాల రాంబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు,సామా మోహన్ రెడ్డి,వడియాల కృష్ణారెడ్డి,పార్టీ సీనియర్ నేతలు మూడ్ కృష్ణ ప్రసాద్,రాయల వెంకన్న,అజ్మీర రాజు, పుచ్చకాయల బాబు,మాజీ సర్పంచులు లకావత్ భీమా,జాటోత్ జాయ్ లూసీ,గడ్డం వెంకన్న,ఆధూరి ప్రసాద్,పాలెం మధు,అజ్మీర కుమార్,కడారి సైదులు,మోరిమేకల నాగయ్య,కడారి పరమేష్,శ్రీను,నిమ్మల సైదులు,పుచ్చకాయల ఉదయ్ కిరణ్,శ్రీను,రవి తదితరులు పాల్గొన్నారు.




## డాక్టరేట్ పట్టా అందుకున్న సామాజిక ఉద్యమకారుడు చల్లెటి భాస్కరాచారి

**దేవరకొండ, నవంబర్ 09(జనం సాక్షి)**
దేవరకొండ పట్టణానికి చెందిన సూపరిచితులు సామాజిక కార్యకర్త,జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, చోల్లేటి ఫౌండేషన్ చైర్మన్ చోల్లేటి భాస్కరాచారి గత 40 సంవత్సరాలుగా వివిధ రంగాలలో విశిష్ట సేవలను అందించినందుకు గాను వారి కృషికి ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్, రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు సంయుకంగా నిర్వహించిన సదస్సులో హైదరాబాద్ కళాభారతిలో గౌరవ డాక్టరేట్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ , కోఆర్డినేటర్ చెన్నారెడ్డిలి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా చోల్లేటి భాస్కర చారి మాట్లాడుతూ కాలుష్య రహితమైన సమాజాన్ని ఏర్పాటు చేయాలన్నదే నా లక్ష్యమని, తన సేవకు ప్రతిఫలంగా గౌరవ డాక్టరేట్ అవార్డుతో సత్కరించినందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డు తనను మరింత ఉత్సాహంతో సేవ కార్యక్రమాలు చేయడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ అవార్డు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు అందుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, సమాజ బాధ్యతగా తాను చేసింది కొంచమేనని తన చివరి శ్వాస వరకు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసే శక్తిని ఆ దైవం తనకు ఇవ్వాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ గౌరవ డాక్టరేట్ నా చోళ్ళేటి అనురాధ తో కలిసి తీసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు.



## శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి నాయకులు

**రామన్నపేట, నవంబర్ 9 (జనంసాక్షి):**
మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన చల్లమల్ల శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ. 43100 ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి బిజెపి సీనియర్ నాయకులు ఏళ్ల సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ, పీఏసీఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి మీదుగా అందజేశారు. శ్రీనివాస్ ఆకస్మికంగా మృతి చెందిన వార్త తీవ్ర విషాదాన్ని కలిగించిందని, యజమాని కోల్పోవడం కుటుంబానికి తీరని లోటు అని నాయకులు అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జెల్ల లక్ష్మీనారాయణ,రాపోలు విశ్వనాథం, బడుగు యాదగిరి (అద్వానీ), గుంటోజు కృష్ణమాచారి, అప్పం మురళి, పొట్టబత్తుల వెంకటేష్, అందె నాగమల్లేశ్వరరావు, చల్లమల్ల మల్లేష్,చలమల్ల సత్యనారాయణ,చలమల్ల గణేష్,చలమల్ల నరేష్,తుమ్మోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా నదిలో పడి యువకుడు గల్లంతు

**హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 9 (జనంసాక్షి):**



చిన్న చిన్న సరదాలు ఒక్కోసారి ప్రాణాల మీదకు వస్తుంటాయి. అలాంటి సంఘటన సూర్యాపేట జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని లింగగిరి గ్రామానికి చెందిన ముజాహిద్దీన్ (23) తన స్నేహితులతో కలిసి పులిచింతల ప్రాజెక్టు వద్దకు సరదాగా ఆదివారం సెలవు దినం కావడంతో వెళ్లారు. పులిచింతల ప్రాజెక్టు సమీపంలో ఆంధ్రప్రదేశ్ దిగువ వైపు సరదాగా గడుపుతూ ఉండగా ప్రమాదవశాత్తు నీటిలో పడి గల్లంతయ్యాడు. దీంతో అతని స్నేహితులు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్థానిక పోలీసులు కోదాడ ఫైర్ స్టేషన్ సిబ్బంది ప్రాజెక్టు వద్దకు చేరుకొని గల్లంతైన ముజాహిద్దీన్ కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సంఘటనతో లింగగిరి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. కుటుంబ సభ్యులు ప్రాజెక్టు దగ్గర చేరుకొని కన్నీటి పర్వంత మయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అమ్మవారికి బోనాలు సమర్పణ

**కనగల్, నవంబర్ 9 (జనం సాక్షి)**
మండలంలోని చిన్న మాదారం గ్రామంలో రెండు రోజుల నుంచి జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ-జమదగ్ని మహామునిల కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం గ్రామంలో డప్పు సప్పులతో ఇంటింటి బోనాలను తీసి ఆలయము చుట్టూ మూడుసార్లు ప్రదక్షణ చేసి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించుకొని ముక్కులను తీర్చుకున్న అనంతరం బంధువులతో విందు భోజనాలు ఆరగించారు. అర్చకులు రామడుగు చంద్రశేఖర్ శర్మ, మాజీ సర్పంచులు పిండి పాపిరెడ్డి, దే ప నరేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వట్టి కోటి శంకర్, కందిమల్ల ఉపేందర్ రెడ్డి, గుత్తా వెంకట్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## సుధా బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలు ఏకగ్రీవం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన సుధా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.ఎన్నికల అధికారి మురళీ రమణ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ గత పది రోజులుగా కొనసాగి ప్రశాంతంగా ముగిసింది.బ్యాంక్ చైర్మన్ గా మీలా మహదేవ్ ,వైస్ చైర్మన్ గా కక్కిరేణి చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.గత పాలకవర్గంలో ఉన్న డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్, డాక్టర్ మీలా సందీప్. అడ్వకేట్ ఏపూరి శ్రవణ్ కుమార్, బాణావత్ సుజాత తిరిగి ఎన్నిక కాగా కొత్తగా అప్పం శ్రీనివాస రావు, డాక్టర్ మిన్నా విజయలక్ష్మి, పటేల్ నరసింహారెడ్డి,తోట శ్యాంప్రసాద్ ,అనంతుల శారద ఎన్నికయ్యారు.ఎన్నికైన పాలకవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు.గత ఏడుసార్లుగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సహకార బ్యాంకుల చరిత్రలో ఒక రికార్డు అని ఎన్నికల అధికారి అన్నారు.బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ బ్యాంకు యొక్క పనితీరు బ్యాంకు అందిస్తున్న ఉత్తమ సేవల ఫలితంగా సుధాబ్యాంక్ పట్ల వాటాదారుల్లో, ఖాతాదారుల్లోనూ అచంచలమైన విశ్వాసం ఉందని, ఈ ఎన్నిక ద్వారా తేటతెల్లమైనట్లు పేర్కొన్నారు. వాటాదారులందరూ ఈ ఎన్నికల ద్వారా తమపై ఉంచిన విశ్వాసాన్ని మరిన్ని మెరుగైన ఫలితాలతో నిరూపించుకుంటామని తెలిపారు.

## అంబేద్కర్ యువజన సంఘం కార్యనిర్వాహన కమిటి నియామకం

**వేములపల్లి నవంబర్ 9 (జనంసాక్షి):**
వేములపల్లి మండల కేంద్రం హరిజనవాడ లోని అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్య నిర్వహణ కమిటీ ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పుట్టల మధు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులుగా గుడుగుంట్ల కిరణ్,ఒంటెపాకవంశీప్రధానకార్యదర్శిగారమణపల్లి.పందు,సహాయకార్య దర్శులుగాదైదసంజయ్,లడ్డు, కోశాధికారి గామాతంగిరీగన్, సలహాదారులుగా బొంగర్ల గిరి, దైదగిరి,గౌరవసలహాదారులుగాపుట్టల నాగయ్య,గుడుగుంట్లసుందర్,లనునియమించినట్లు ఆయన తెలిపారు. నూతన కార్యనిర్వాహక సభ్యులు అంబేద్కర్ యువజన సంఘం ఆశయా లకు అనుగుణంగా పనిచేసే అంబేద్కర్ యువజన సంఘం బలపేతానికికృషిచేయాలన్నారు.



# కొహ్యాన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట పట్టణ పరిధిలో గల కొహ్యాన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్, సూర్యాపేట యూనిట్ వారి ఆధ్వర్యంలో కంపెనీలో పనిచేస్తున్న అధికారులు, కార్మికులు, వర్కర్స్ వారి కుటుంబ సభ్యులందరూ ఆదివారం కార్తీక వనభోజనాల కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. సెల్ఫీ పాయింట్లతో ఆహ్లాదకరమైన వాతావరణంలో కంపెనీలో విధులు నిర్వహిస్తున్న కొహ్యాన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం,కార్తీక వన సమారాధనను ఘనంగా జరుపుకున్నారు. వివిధ రకాలైన ఆటపాటలు ఆనందోత్సవాలతో కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పైలా శంకర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన యూనిటీ హెడ్ ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ వనభోజనం కార్యక్రమ నిర్వహణ పట్ల ఆనందం వ్యక్తం చేశారు. వన భోజనం విశిష్టత గురించి, ఉద్యోగ కుటుంబాలకు రోడ్డు భద్రత, ఆరోగ్య భద్రత,సంక్షేమం, ఉద్యోగుల ఐక్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిధులకు, విజయ వంతం చేసిన కొహ్యాన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ కుటుంబ సభ్యులందరికీ యాజమాన్యం తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలధిపతులు పీజే రాయుడు, ఎంవీ రమణ, ఆర్వీ రమణ, రమణారెడ్డి, సాయికుమార్, సిహెచ్.నరేష్, డి.సైదులు, కంపెనీ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జరిగిన న్యాయ సేవల దినోత్సవము

**నల్లగొండ, నవంబర్ 9(జనం సాక్షి)** ఘనంగా జరిగిన న్యాయ సేవల దినోత్సవము. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలతో న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ లోని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ లో జరిగిన కార్యక్రమములో న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పురుషోత్తం రావు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు సంస్థ ద్వారా వివరించడం జరుగుతుందని అన్నారు. పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు ప్రజలకు చట్టాలపై అవగాహనా కల్పిస్తున్నట్లు అయన తెలిపారు. లోక్ అదాలత్ నిర్వహిచడం, కుటుంబ వివాదాలను కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. న్యాయ సహాయం అవసరం ఉన్న వాళ్ళు న్యాయ సేవ సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అన్నారు. ఈ నెల 15వ తారీఖున జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ లో సివిల్ తగాదాలు, రాజి పడదగిన క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు మొదలగునవి పరిష్కరించుకోగలరని అయన కోరారు. పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సహాయం అందిస్తూ న్యాయ సేవ అధికార సంస్థ కు మరియు ప్రజలకు మధ్యన వారధిగా పనిచేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కట్ట అనంత రెడ్డి , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎన్ .భీమార్జున్ రెడ్డి, మరియు న్యాయ సేవ అధికార సంస్థ నామినేటెడ్ మెంబెర్ కట్ట వెంకట్ రెడ్డి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎం . లెనిన్ బాబు మరియు న్యాయ వాదులు , పారా లీగల్ వాలంటీర్లు, స్వచ్ఛంద సంసథల ప్రతినిధులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక వన సమారాధన

### భక్తులతో పోటెత్తిన శ్రీసంతోషిమాత ఉద్యానవన క్షేత్రం



**సూర్యాపేట (జనంసాక్షి):** కార్తీక మాసంలో విశేషమైన కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆత్మకూర్ (ఎస్) మండలం పాత సూర్యాపేట స్టేజి వద్ద గల శ్రీసంతోషిమాత ఉద్యానవన క్షేత్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట నుండి కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా సకల దేవతలతో ఏర్పాటు చేసిన మండపం వద్ద భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. గోశాలలో గోమాత పూజల్లో భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కోనేరులో గంగా నది దీపోత్సవంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలు వెలిగించారు. గోధుమ పిండితో తయారు చేసిన శివలింగానికి భక్తులు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఉద్యానవన క్షేత్రంలో గల మారేడు చెట్టు కింద కాశీ నుంచి తీసుకువచ్చి ప్రతిష్టించిన శివలింగమునకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. వాటి వద్ద ఏర్పాటు చేసిన 108 శివలింగాలకు కూడా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసంలో విశేషమైన శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులకు, మహిళలకు మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తులసి పూజలు, శివలింగా కృత్తిలో దీపోత్సవం, త్రి వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉండ్రుగొండ గిరి దుర్గం చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, చల్లా లక్ష్మీకాంత్,సంతోషి మాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రహ్మాండపల్లి మురళీధర్, ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాష్ రావు, నరేంద్రుని విద్యాసాగర్ రావు, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, ప్రోగ్రాం కన్వీనర్ గోపారపు రాజు, సభ్యులు దేవరశెట్టి సోమయ్య, సోమా శ్రీశైలం, యామ వెంకటేశ్వర్లు, బెలిదేఅశోక్, నూకా రవిశంకర్, మహంకాళి ఉపేందర్,శివప్రసాద్, ముదిరెడ్డి లింగారెడ్డి, బొల్లం సురేష్, తాళ్లపల్లి రామయ్య, బ్రహ్మాండ్లపల్లి బాలచంద్రుడు, ఉప్పల రమేష్,సంతోష్ కుమార్, దేవిదత్తు, నూక ముత్యాలమ్మ, ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ, సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా,దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.





## ముత్యాలమ్మ తల్లి పోతురాజులకు జలాభిషేకం కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)** సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలో కార్తీకమాసం సందర్భంగా మాలపల్లి లో నూతనంగా అంగరంగ వైభవంగా ప్రతిష్ట చేసిన ముత్యాలమ్మ తల్లి పోతురాజుల దగ్గర జలాభిషేకం కార్యక్రమం చేయడం జరిగింది, కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,పంటలు బాగా పండి గ్రామం బాగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ గుడి కమిటీ సభ్యులు,శ్రీరామ్ యూత్ సభ్యులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవాలయ భూముల అన్యాకాంతం పై సీపీఐ రాజీ లేని పోరాటం..

### కోదాడ అమరావతి దేవాలయ భూమి లో అక్రమ కట్టడాలు అడ్డుకుంటాం

### మునిసిపల్ అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారు

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు



**కోదాడ,( జనం సాక్షి):** దేవాలయ భూముల అన్యాక్రాంతం పై సిపిఐ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని కోదాడ పట్టణం ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఉన్న అమరావతి తమరబండపాలెం బాలాజీ దేవాలయ భూమిలో అక్రమంగా ఇంటిని నిర్మిస్తున్న స్థలాన్ని మీడియా ముందు పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. పూర్వీకుల నుండి అమరావతి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రెండు ఎకరాల 13 కుంటలు, తమ్మర బండ పాలెం, బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి రెండు ఎకరాల 16 గుంటల భూమి ఉందన్నారు. గత కొన్నేళ్ల క్రితం ఆక్రమణలకు గురి అయితే సిపిఐ పక్షాన పోరాడి ఆ దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడామన్నారు. అలాంటిది ఇటీవల ఓ వ్యక్తి అమరావతి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ భూమిలో అక్రమ నిర్మాణం చేపట్టారన్నారు. ఆలయ భూమిలో మున్సిపల్ అధికారులు ఇంటి నిర్మాణానికి ఎలా అనుమతులు ఇచ్చారనీ ప్రశ్నించారు. లక్షల రూపాయల విలువ చేసే ఆలయ భూములను ప్రభుత్వం అన్యాక్రాంతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాబోయే రోజుల్లో సిపిఐ పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఆలయ భూములు పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పార్టీలకు తీతంగా యాదవ బిడ్డ నవీన్ యాదవ్ ను గెలిపిద్దాం

## ప్రచారంలో గొర్ల యశ్వంత్,మేకల మల్లి బాబు యాదవ్





**కామేపల్లి,నవంబర్ 9 (జనంసాక్షి):** సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు అందుబాటులో ఉంటూ చిన్న చిన్న సమస్యలను పరిష్కరించి నేనున్నానంటూ ప్రజలకు దగ్గరైన ప్రజల మనిషి నవీన్ యాదవ్ ను గెలిపించుకొని జూబ్లీహిల్స్ ను అభివృద్ధి చేసుకోవాల్సిందిగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశించి అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్,ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్,కామేపల్లి మండలం మాజీ జెడ్పిటిసి సభ్యుడు.అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, బద్దుల ప్రశాంత్ యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షులు సిద్దిరాజు యాదవ్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచార పర్వం ఈరోజు ఆదివారం తో ముగియనుండగా పార్టీల సమీకరణాలు మారిపోతున్నాయి.గత ప్రభుత్వం బి ఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్ల సిట్టింగ్ సీటును కోల్పోయే అవకాశం ఉందని సర్వేలు చెబుతున్నాయి.బీసీ ఎస్సీ ఎస్టీలు ముఖ్యంగా మైనారిటీలు వ్యక్తిగతంగా నవీన్ యాదవ్ కు అండగా నిలుస్తున్నారు.బీసీల సంఘాలు ముఖ్యంగా అఖిల భారత యాదవ మహాసభ పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించడం జరిగింది.ఈ నేపథ్యంలో ఆదివారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం నకు సంబంధించిన బోరబండ ఎర్రగడ్డ, కృష్ణానగర్,రెహమత్ నగర్ లో యాదవ నాయకులు ముఖ్యులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఫుట్ పాత్ పై ఉండే కిరాణం షాపులకు దుకాణాలకు వెళ్లి ప్రచారం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ ఆదేశానుసరం నాయకులు మాట్లాడుతూ బి ఆర్ఎస్ బిజెపి పార్టీల అభ్యర్థులు ఎలాగూ ఓడిపోక తప్పదని,వారికి తెలిసిపోయిందని,15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ నియోజకవర్గానికి ఏమి చేసింది లేదని ఒక బీసీ, యాదవ బిడ్డ నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపు ఖాయమైందని, మంత్రివర్గంలో స్థానం ఖరారు అవుతుందని ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు జీర్ణించుకోలేక ప్రతిపక్షాల వారు వారి అభ్యర్థులను నమ్మించడానికి,ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి అసత్య ఆరోపణలతో, వ్యక్తిగత దూషణలతో ప్రచారం చేయడం వెనక బీసీలపై ఎంత కపట ప్రేమ చూపిస్తున్నారనేది తెలిసిపోయింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇంకా బలం పెరిగిపోయిందని, భవిష్యత్తులో తమ ఉనికికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని భావిస్తున్న ప్రతిపక్షాల పార్టీ వారికి బుద్ధి వచ్చేలా బడుగు బలహీన వర్గాల వారు హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షులు సిద్దిరాజు యాదవ్,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్,నక్క ఉమేష్, కార్పొరేటర్ జక్కుల రవీందర్,ఓబీసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్,నర్సింగ రవి యాదవ్ దేగల రాజు యాదవ్,బట్ట నాగరాజు రాచబంటి నరసింహారావు, లక్ష్మణరావు రేళ్ళ పద్మ చరబోయిన వనజ, గజేందర్ యాదవ్ వేల్పుల కుమార్ యాదవ్ చక్రధర్ యాదవ్,కడారి శివ మేకల గణేష్ యాదవ్,గజ్జి సూరిబాబు యాదవ్,బీసీ సంఘాల నాయకులు, తదితరులు,పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు ఖాయం

### మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి

**హుజూర్ నగర్ రూరల్, నవంబర్ 9 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాజీ శాసనసభ్యులు స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మ గెలుపు తథ్యమని హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అమర వరం గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గత 10 రోజులుగా హుజూర్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు జూబ్లీహిల్స్ లోని బోరబండ డివిజన్ లో మాగంటి సునీతమ్మ కు మద్దతుగా ప్రభుత్వ వైఫల్యాలను ఓటర్లకు వివరిస్తూ కేసీఆర్ నాయకత్వంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అమలైనటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజల వద్దకు తీసుకుపోయి కారు గుర్తుకు ఓటు వేయవలసిందిగా అభ్యర్థించడం జరిగిందన్నారు. ఈ ప్రచారం సందర్భంగా ప్రజల్లో విశేష స్పందన కనిపించిందన్నారు. నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో నిశ్శబ్ద విప్లవంతో గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ముఖ్యమంత్రి ఆయన మంత్రివర్గం మొత్తం గత 20 రోజులుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పర్యటిస్తూ అధికార దుర్వినియోగనికి పాల్పడుతూ బిఆర్ఎస్ నాయకుల పై అక్రమ కేసులు బనాయించి అడ్డదారిలో గెలవాలని ఎంత ప్రయత్నించినా ప్రజలు కచ్చితంగా గులాబీ జెండా వైపు ఉంటారని జోష్యం చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అరి బండి సురేష్, కిష్టపాటి అంజిరెడ్డి, సయ్యద్ అబ్దుల్ నబి, మాశెట్టి శ్రీహరి, సైదులు, ఎంపీటీసీలు సుదర్శన్, గురవయ్య, మాజీ సర్పంచ్ నాగరాజు,ఎండి మునిర్, రాజేష్, అశోక్,సతీష్, గోపి, అలీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సరస్వతీ విద్యానిలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతీ విద్యా నిలయంలో 2007-08 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. 17 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాటి తమ గురువులను ఘనంగా సన్మానించారు.నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.తమ విద్యార్థులు నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులు ఒకొక్కరుగా మాట్లాడి పాఠశాల జ్ఞాపకాలు,ప్రస్తుతం తమ స్థితిగతులను తెలిపి ఆనందంగా గడిపారు.కష్టాల్లో ఉన్న మిత్రులను ఆదుకోవాలని, తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి సహకరిస్తామని తెలిపారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు తాము వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాటి హెడ్మాస్టర్ నరసింహమూర్తి, కరస్పాండెంట్ యానాల వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మికాంత రెడ్డి, మురలీకృష్ణ, ఎల్లారెడ్డి, సోమయ్య, లచ్చిరెడ్డి, శేఖర్ రెడ్డి, బ్రహ్మయ్య, పద్మావతి, విక్రమ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, భాను, జగన్మోహిని, వెంకన్న, సైదులు, సిబ్బంది గీత, సీతారాములు, నాటి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సమీక్ష సమావేశం






**దేవరకొండ, నవంబర్ 09 (జనంసాక్షి):** రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర నాయకులు ఎం నందం అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో పదవి విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం 2026 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ పై, మరియు పదవి విరమణ పొందిన ఉద్యోగుల కొరకు ఆర్టీసీ బిల్డింగ్పై చర్చించారు. అనంతరం మిర్యాలగూడ డిపో అధ్యక్షుడు గోపయ్య, దేవరకొండ డిపో అధ్యక్షులు రాజమల్లయ్య, సెక్రటరీ సయ్యద్ హజరత్ షా మాట్లాడుతూ ఆర్టీసీ విశాంత్ర ఉద్యోగులకు అండగా నిలుస్తామని, సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జనార్ధన్, కోశాధికారి మోహన్,రీజినల్ కమిటీ మెంబర్ ఎండిఎం మైనుద్దీన్, బాసప్ప, డిపో వైస్ ప్రెసిడెంట్ జన్నయ్య, అంజయ్య, పదవి విరమణ పొందిన ఆర్టీసీ పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా సభలను జయప్రదం చేయండి

**కోదాడ,( జనంసాక్షి):** సిఐటియు జిల్లా నాలుగో సభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం కోదాడ సిఐటియు కార్యాలయంలో సమావేశం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నవంబర్ 25 ,26 తేదీలలో సూర్యాపేటలో జరుగు సిఐటియు జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని, ప్రతి కార్యకర్త , హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం .రాంబాబు ,కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ ,పట్టణ కన్వీనర్ ఎం. ముత్యాలు ,రామారావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

